ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి



## ఎకరాలతో సంబంధం లేకుండా రైతుబంధు ఇవ్వాలి



ప్రజాపక్షం/ధర్మపురి : సొంతంగా వ్యవసాయం చేసే ప్రతి రైతుకు ఎకరాలతో సంబంధం లేకుండా ఎంత భూమి ఉంటే దాని మొత్తానికి రైతు బంధు ఇవ్వాలని జగిత్యాల జిల్లా ధర్మపురి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సభ్యులు ఏక గ్రీవ తీర్మానం చేశారు. ధర్మపురి పిఎసిఎస్‌లో రైతు బంధు ప్రత్యేక సర్వసభ్య సమావేశం అధ్యక్షులు ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి అధ్యక్షతన మంచిర్యాల జిల్లా సహకార అధికారి బి. రామ్మోహన్ ఆధ్వర్యంలో బుధవారం జరిగింది. సమావేశంలో ఈ మేరకు తీర్మాణం చేశారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు, అడ ప్షన్ అధికారి బి. రాము, సీఈవో అయ్యోరి రాజేష్, రైతులు పాల్గొన్నారు.

## సమన్వయంతో పనిచేస్తేనే ప్రజల మన్ననలు

### హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



ప్రజాపక్షం/ఇల్లందకుంట : అధికారులు, ప్రజాప్రతినిధులు గ్రామాల అభివృద్ధి కోసం సమన్వయంతో పనిచేసినప్పుడే గ్రామాలు అభివృద్ధి పథంలో పయనించడంతో పాటు ప్రజాప్రతినిధులకు ప్రత్యేక గుర్తింపు వస్తుందని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. ఇల్లందకుంట మండల పాలకవర్గానికి బుధవారం ఆత్మీయ వీడ్కోలు సమావేశాన్ని ఎంపిడివో కార్యాలయం ఆవరణలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ ఇల్లందకుంట కొత్త మండలంగా ఏర్పాటైనప్పటికీ మండలంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి పాలకవర్గం అధికారులు సమన్వయంతో పనిచేస్తూ మండలాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడం అభినందనీయమన్నారు. పదవులు శాశ్వతం కాదని, ప్రజాసేవే ముఖ్యంగా భావించి వీడ్కోలు పొందిన ప్రజాప్రతినిధులందరూ ప్రజాక్షేత్రంలో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఎంపిపి సరిగొమ్ముల పావని వెంకటేష్, ఎంటిసిల ఫోరం అధ్యక్షుడు మోటపోతుల అయిలయ్య, ఎంపిటిసిలు తెడ్ల ఓదెలు, ఎక్కటి సంజీవరెడ్డి, దంసాని విజయకుమార్, దరుగుల రామబిక్షపతి, చిరునాగుల బీరయ్య, కో ఆప్షన్ సభ్యులు లాల్ మహ్మద్, ఎంపిడివో పుల్లయ్య, ఎంపివో వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

## పకడ్బందీగా పంట బీమా, పంట నమోదు చేపట్టాలి



ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : పంట భీమా, పంట నమోదు కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ వ్యవసాయ శాఖాధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పంట భీమా పంటల నమోదు కార్యక్రమం,సకాలంలో ఎరువులు,విత్తనాల సరఫరా తదితర అంశాలపై వ్యవసాయ శాఖాధికారులతో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు.జిల్లాలో వివిధ రకాల ఎరువులు,విత్తనాలు,పురుగు మందుల లభ్యత తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు.సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పంట భీమా,పంట నమోదు కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. ప్రతి రైతు నుండి పంట భీమా పంట నమోదును నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలనీ ఆదేశించారు.వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన ఎరువులు,విత్తనాలను అందుబాటులో ఉంచాలని సూచించారు.నకిలీ విత్తనాలు సరఫరా చేసిన,అమ్మిన సంబంధిత వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని అన్నారు.పట్టణ,గ్రామీణ ప్రాంతాలలోని ఎరువులు,విత్తనాల దుకాణాలను నిరంతరం అధికారులు తనిఖీలు నిర్వహించి రికార్డు లను పరిశీలించాలన్నారు.వ్యవసాయ శాఖాధికారులు సమన్వయంతో పని చేసి రైతులకు ఎలాంటటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖాధికారి అంజిప్రసాద్,వ్యవసాయ శాఖాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు ఉచిత విద్య అందేనా?

### విద్యా హక్కు చట్టం 2009 అమలు సాధ్యమవుతుందా..!




ప్రజాపక్షం / శ్రీరాంపూర్ : గడచిన రోజులను.. ప్రస్తుత పరిస్థితులను చూస్తూ ఉంటే చదువుకునే రోజుల నుండి చదువును కొనే దౌర్భాగ్య పరిస్థితులు ప్రస్తుతం నెలకొన్నాయి. రాష్ట్రం తద్వారా దేశ భవిష్యత్తును నిర్ణయించే అన్ని వర్గాలకు చెందిన బాల, బాలికలకు అందించే విద్య విషయంలో ధనార్జనే ధ్యేయంగా వ్యాపార సంస్థల జోక్యం నెలకొనడం దురదృష్టకరం. దేశంలో నివసించే 6 నుండి 14 సంవత్సరాలు కలిగిన బాల, బాలికలకు ఉచిత విద్యా నిర్బంధ హక్కు చట్టం2009 ప్రధాన ఉద్దేశ్యం. ఈ విద్యా హక్కు చట్టం ప్రకారం కార్పొరేట్, ప్రైవేటు విద్యాసంస్థల్లో 25శాతం పేదలకు, వెనుకబడిన తరగతుల కుటుంబాలకు చెందిన పేద విద్యార్థులకు ఖచ్చితంగా ఉచిత విద్యను అందించాలి. ప్రస్తుత సమస్య ఏమిటంటే ఈ చట్టం ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది. రాష్ట్రంలో ఉన్న ఏ ఒక్క కార్పొరేట్, ప్రైవేటు విద్యాసంస్థల్లో ప్రభుత్వ నిబంధనలను అనుసరించి ఒక్కరంటే ఒక్క పేద విద్యార్థికి ఉచిత విద్యను అందించిన దాఖలాలు లేకపోవడం దురదృష్టకరం. రాష్ట్రంలోని పేద విద్యార్థులకు ఉపయోగపడే ఈ చట్టం గురించి పాలకులు, అధికారులు చైతన్యం తీసుకురాక పోవడం బాధాకరం. ప్రస్తుతం కొంతమంది విద్యను వ్యాపారంగా ఎంచుకొని, విశాలమైన భవనాలను నిర్మించి, విద్యాహక్కు చట్టంలోని నిబంధనలను పాటించకుండా, యదేచ్ఛగా లక్షలాది రూపాయలను ఫీజుల పేరిట పేద, మధ్యతరగతికి చెందిన కుటుంబాల రక్తాన్ని జలగల్లా పీల్చుతున్నారు. ఒక విద్యాసంస్థను ఏర్పాటు చేయడానికి, దానిని నిర్వహించడానికి అనేక నిబంధనలు ఉన్నప్పటికీ, అందులో నిబంధనలు పాటించని వందకు 99 శాతం విద్యా సంస్థలు పుట్టుకొస్తున్నాయి. పేద వర్గాలకు చెందిన పిల్లలకు నాణ్యమైన విద్యను అందించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం తీసుకొచ్చిన విద్యా హక్కు చట్టం2009 పేదల బ్రతుకుల్లో వెలుగు రేఖలు నింపుతుందని ఆశించారు. ఈ చట్టం అమల్లోకి వచ్చినప్పటికీ, నిబంధనలకు విరుద్ధంగా పేదల రక్తాన్ని పీల్చుతున్న ప్రైవేట్ విద్యాసంస్థల ఆగడాలకు మాత్రం కళ్లెం వేయలేకపోయారు. ఏ ఒక్క ప్రైవేటు విద్యాసంస్థలో విద్యాహక్కు చట్టం అమలు కాకపోవడం శోచనీయం. ఈ విషయమై పాలకులు, చట్టాలను అమలు చేయవలసిన సంబంధిత అధికారులు ప్రజలకు సమాధానం చెప్పాల్సిందే. ప్రభుత్వ నిబంధన విద్యాహక్కు చట్టం 2009 ప్రకారం అర్హులైన పేద విద్యార్థులకు కార్పొరేట్, ప్రైవేట్ విద్యా సంస్థల్లో ఉచిత విద్య అందుబాటులో లేదు. ఈ నిబంధన కాగితాలకు మాత్రమే పరిమితమైంది. కార్పొరేట్, ప్రైవేట్ విద్యా సంస్థలలో 25శాతం అర్హులైన పేద విద్యార్థులకు ఉచిత విద్య వట్టిదే, పనికిరాని చట్టం గా మారింది. విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయించే సంబంధిత పాలక, అధికారులు ఎక్కడా ? చట్టాన్ని అమలు చేయవలసిన ప్రైవేటు విద్యాసంస్థలకు కొమ్ముకాస్తూ, విద్యా హక్కు చట్టం గురించి ప్రస్తావించడం లేదు. ఈ చట్టం అమలు విషయంలో విద్యార్థి సంఘాలు, సామాజికవేత్తలు ఎంత చెప్పినా ప్రయోజనం శూన్యం. కొంత మంది తల్లిదండ్రులు ఈ విషయమై హైకోర్టులో రిట్ పిటిషన్లు వేసి చట్టం అమలును కోరుతున్నారు. విషయంలో కొంతమంది న్యాయవాదులు న్యాయం పక్షాన పోరాడుతూ సేవలు అందించడం శుభ పరిమాణం.

# పారదర్శకంగా ప్రజలకు సేవలు అందించాలి

### జాతీయ ఎస్‌సి కమిషన్ సభ్యుడు రాంచందర్




ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి/పెద్దపల్లి ప్రతినిధి : జిల్లాలో ప్రభుత్వ అధికారులు క్రమశిక్షణలో విధులు నిర్వర్తిస్తూ పారదర్శకంగా ప్రజలకు సేవలు అందించాలని జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డెపల్లి రాంచందర్ అన్నారు. మంగళవారం జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వి. రాంచందర్ సమీకృత జగిత్యాల జిల్లా కలెక్టరేట్ లోని ఆడిటోరియం హాల్‌లో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్, జాతీయ ఎస్సీ కమిషనర్ సంచాలకులు సునీల్ కుమార్ బాబు, రీసెర్చ్ అధికారి డి. వరప్రసాద్‌లతో కలిసి రాంచందర్ జిల్లా అధికారులతో రివ్యూ నిర్వహించారు. వి. రాంచందర్ మాట్లాడుతూ రాజ్యాంగం ప్రకారం ప్రభుత్వ ఉత్తర్వులను అనుసరించి ఎస్సీలకు రావాల్సిన హక్కులు వారికి అందుతున్నాయా లేదా పరిశీలించి సకాలంలో అందించాలని అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. ఎస్సీలకు కేటాయించిన అసైన్డ్ ల్యాండ్స్ పట్టాలు అందించే అవకాశంపై రెవెన్యూ శాఖ అధికారులతో చర్చించి తగిన ఆదేశాలు జారీ చేశామని, విదేశీ విద్య పథకం, గురుకుల పాఠశాలలో ఎస్సీ విద్యార్థులకు అందుతున్న భోజనం వసతి సౌకర్యాలు బెస్ట్ అవలెబుల్ స్కూల్‌పై రివ్యూ చేశామని తెలిపారు. జిల్లాలో అన్ని ప్రభుత్వ డిపార్ట్‌మెంట్ స్కీముల వారీగాఇ 15 రోజుల్లో తుది రిపోర్ట్ రాబోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈడి ఎస్సీ కార్పోరేషన్ రాజు కుమార్, జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లి ఆర్డీవోలు మధుసూధన్, ఆనంద్ కుమార్, శ్రీనివాస్, తహశీల్దార్లు జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

**విధులను కట్టుదిట్టంగా నిర్వహించాలి**

జిల్లాలో ప్రభుత్వ అధికారులు తమ విధులను కట్టుదిట్టంగా నిర్వహించాలని జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వి.రాం చందర్ అన్నారు. బుధవారం జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వి.రాంచందర్ సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ , డిసిపి ఎం.చేతన, జాతీయ ఎస్సీ కమీషన్ సంచాలకులు సునీల్ బాబు, రిసెర్చ్ అధికారి డి. వరప్రసాద్ లతో కలిసి జిల్లా అధికారులతో సమీక్షించారు. పెద్దపల్లి జిల్లాకు వచ్చిన జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులను అదనపు కలెక్టర్ సాదరంగా స్వాగతించారు. జిల్లాలో వివిధ శాఖల ద్వారా అమలు చేస్తున్న ప్రభుత్వ కార్యక్రమాల వివరాలను, విద్య, వైద్యం సంక్షేమ రంగంలో ఎస్సీ వర్గాల ప్రజలకు అందిస్తున్న సదుపాయాలను అదనపు కలెక్టర్ వివరించారు. గత మార్చి నెలలో జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు నిర్వహించిన సమావేశంలో జారీ చేసిన సూచనలు, పనుల పురోగతి వివరాలను, తమ శాఖ ద్వారా చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల వివరాలను ముఖ్య ప్రణాళిక అధికారి, జిల్లా సంక్షేమ అధికారి, ఈడి ఎస్సీ కార్పొరేషన్, ఎస్సీ సంక్షేమ శాఖ, విద్యా శాఖ, వైద్య ఆరోగ్య శాఖ,పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్, పరిశ్రమల శాఖ, లీడ్ బ్యాంకు మేనేజర్ వివరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య, హనుమా నాయక్, పెద్దపల్లి, గోదావరిఖని ఏ.సి.పిలు, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విపరీతంగా విద్యుత్ కోతలు

## బోథ్ మండల పరిషత్ సర్వసభ్య సమావేశం



**ప్రజాపక్షం/బోథ్ :** బోథ్ మండలంలో విద్యుత్ కోతలు విపరీతంగా ఉంటున్నాయని వేళా పాళా లేకుండా కరెంటు కోతలు ఉండటంతో విద్యుత్ వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందని బోథ్ మండల పరిషత్ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు బుధవారం బోథ్ మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపిపి తుల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో జడ్పీటీసి డాక్టర్ సంధ్యారాణి, మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి, సహకార సంఘం చైర్మన్ కదం ప్రశాంత్, మండల ఉపాధ్యక్షులు బాబులాల్, ఎంపిడిఓ రమేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో సభ్యులు మాట్లాడుతూ విద్యుత్ కోతలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేగాకుండా ప్రభుత్వం ఇప్పటి వరకు రైతులకు పెట్టుబడి సాయం ఇవ్వలేదని పంట రుణమాఫీ పై వాయిదాలు వేస్తుందని సభ్యులు వాపోయారు. వర్షాల కాలంలో రైతుల వ్యవసాయ శాఖ అధికారులు అందబాటులో ఉండి తగిన సూచనలు,సలహాలు అందించాలని కోరారు. కాగా సమావేశంలో తాగునీటి సరఫరా పై కూడా చర్చ జరిగింది. మిషన్ భగీరథ ద్వారా సరఫరా అవుతున్న నీటి పైపులకు లీకేజిలు ఉన్నాయని వాటిని పూడ్చివేయాలని సభ్యులు కోరారు. ఈ విషయంలో ఏఈ కళ్యాణ్ సమాధానమిస్తూ తక్షణమే తగు చర్యలు తీసుకోవాలని గ్రామ పంచాయితీ వారికి వివరిస్తామని అన్నారు. ఎంఈఓ భూమారెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల బదిలీలు జరుగుతున్నాయని రిలీవర్ రాకుంటే ఇక్కడి నుంచి ఉపాధ్యాయులను విడిచిపెట్టేది లేదని సమాధానం ఇచ్చారు. ఈ సమావేశంలో పలు శాఖల అధికారులు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల సహకారం మరువలేనిది



**ప్రజాపక్షం/లక్ష్మణచందా :** అభివృద్ధిలో అధికారుల సహకారం మరువలేనిది అని లక్ష్మణచందా ఎంపీపీ పద్మ రమేష్ అన్నారు.మండల పరిషత్ సభ్యుల పదవీకాలం ముగియనున్న సందర్భంగా బుధవారం మండల కార్యాలయంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంపీటీసీలు అందరూ ఒక కుటుంబంలో పార్టీలకు అతీతంగా సహకారం అందించారని,అధికారుల సమన్వయంతో మండలాన్ని అభివృద్ధి చేశామని తెలిపారు.ఐదు సంవత్సరాల కాలంలో ఎదురైన అనుభవాలను చర్చించుకున్నారు.అనంతరం సన్మాన కార్యక్రయం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జడ్పీటిసి ఓస రాజేశ్వర్,ఎంపీపీ అడ్వల పద్మ రమేష్,వైస్ ఎంపీపీ కల్పనా రాంరెడ్డి,ఉమ్మడి ఆదిలాబాద్ డిసిసిబి వైస్ చైర్మన్ ఎర్ర రఘునందన్ రెడ్డి,భూపాల్ రెడ్డి,ముత్యం రెడ్డి,ఎంపీడీవో రాంప్రసాద్,ఎం.పి.ఓ నసీరుద్దీన్ వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు,సర్పంచులు అధికారులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# బాసర త్రిబుల్ ఐటీ విద్యార్థులతో కలెక్టర్, ఎస్పి..



**ప్రజాపక్షం/బాసర :** బాసర త్రిబుల్ ఐటీ.కాంపస్ లో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ కలిసి జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల,విద్యార్థులతో సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు.అనంతరం జిల్లా కలెక్టర్,ఎస్పీ ఆకస్మికంగా బాసర త్రిబుల్ ఐటీ,కాంపస్ లో విద్యార్తులతో కలిసి కలియతిరిగారు.విద్యార్థుల భద్రతే ముఖ్యమని జిల్లా ఎస్పీ వారి బద్రత పరమైన సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది.ఎప్పుడు ఎటువంటి బద్రత పరమైన సమస్యలు వచ్చిన వెంటనే రాకేశ్ ఇన్స్పెక్టర్ ద్వార ముధోల్ ఇన్స్పెక్టర్ కి తెలిజేయాలని కోరారు.విద్యార్థులతో కలియతిరిగి వారితో పాటే వారి భోజనలయంలో భోజనం చేయటం జరిగింది.వారి బావిస్యట్టు చదువుల మైదా కొన్ని సూచనలు చేయటం జరిగింది.విద్యార్థులతో కలిసి మొక్కలు నాటటం జరిగింది.గుట్కా,గాంజయి,లువంటి నిసేదిత వస్తువులు క్యాంపస్ పరిదిలో తెచ్చిన, విక్రయించిన వారిపైన చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బైంసా నూతన ఎ.ఎస్.పి అవినాష్ కుమార్, ,ముధోల్ ఇన్స్పెక్టర్ మల్లేష్,ఇన్స్పెక్టర్ రాకేశ్, బాసర, ముధోల్ ఎస్.ఐలు గణేష్,సాయి కిరణ్ లు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన ఉపాధ్యాయులకు సన్మానం

**ప్రజాపక్షం/రామగిరి :** రామగిరి మండలం రత్నాపూర్ ప్రభుత్వ పాఠశాలలో బుధవారం ఇటీవల బదిలీపై వచ్చిన నూతన ఉపాద్యాయులను తాజా మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు ఘనంగా సన్మానించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ఆమె కోరారు. హెచ్.ఎం బి.శ్యామ్(విలోచవరం),ఉపాద్యాయులు బి.తిరుపతి(బేగంపేట),డి.సమ్మయ్య(ఓడేడు),ఆర్.సదయ్య(పోతారం),కే. రాజమౌళి(ఎల్కలపల్లి) నుండి బదిలీపై రాగ,వారిని ఘనంగా సన్మానించారు.

# పర్యావరణాన్ని కాపాడడం అందరి బాద్యత

## జిల్లా విద్యాశాఖ అధికారి పార్సి అశోక్



**ప్రజాపక్షం / కాగజ్ నగర్ :** ప్రపంచ పర్యావరణ దినోత్సవం 2024 సందర్భంగా కాగజ్ నగర్ పట్టణం లోని మండల ప్రాథమిక పాఠశాలలో ఉన్నత పాఠశాల విద్యార్థులకు ప్రపంచ పర్యావరణ దినోత్సవం దాని ప్రాముఖ్యత అనే అంశంపై బుధవారం పోస్టర్ మేకింగ్, పోయెట్రీ కాంపిటీషన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని 19 ఉన్నత పాఠశాలల నుండి 190 మంది విద్యార్థులు, 19 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ పర్యావరణం, మానవ జీవితము ఒకదానితో ఒకటి ముడిపడి ఉన్నాయని, పర్యావరణాన్ని పరిరక్షించుకున్నట్లయితే అది మెరుగైన మానవ జీవితానికి జీవన విధానానికి తోడ్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా సైన్స్ అధికారి శ్రీ కటకం మధుకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సైన్స్ అధికారి పిల్లలను ఉద్దేశించి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ అనేది ప్రతి ఒక్కరి బాధ్యతగా గుర్తించాలని, విద్యార్థులు తమ తల్లిదండ్రులకు తమ చుట్టుపక్కల ఉన్న ప్రతి ఒక్కరికి కూడా పర్యావరణ పరిరక్షణ గురించి తెలియజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో కాగజ్ నగర్ నోడల్ అధికారి దేవాజి, ప్రమీల, వివిధ పాఠశాలల నుంచి వచ్చినటువంటి సైన్సు ఉపాధ్యాయులు, ఎన్‌జిసి ఉపాధ్యాయులు, డ్రాయింగ్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. వివిధ పాఠశాలల్లో నుంచి వచ్చిన విద్యార్థిని, విద్యార్థులు డ్రాయింగ్, పోయెట్రీ కాంపిటీషన్‌లో ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు జిల్లా విద్యాశాఖ అధికారి, జిల్లా సైన్స్ ఆఫీసర్, నోడల్ ఆఫీసర్, పిజిహెచ్ఎం లు బహుమతులు అందజేశారు.

# ప్లాస్టిక్ నిషేధాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

## అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్



**ప్రజాపక్షం/నిర్మల్ ప్రతినిధి :** ప్లాస్టిక్ నిషేదాన్ని పకడ్బందీగా అమలు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్మల్,బైంసా,ఖానాపూర్,మున్సిపల్ కమిషనర్లు,సానిటరీ ఇన్స్పెక్టర్స్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్లతో ప్లాస్టిక్ నిషేదం,సింగిల్ యూస్ ప్లాస్టిక్ నియంత్రణ,పారిశుధ్య కార్యక్రమాల నిర్వహణ తదితర అంశాల పై ఆయన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ,జిల్లాలో ప్లాస్టిక్ నిషేధాన్ని పకడ్బందీగా అమలు చేసేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.120 మైక్రాన్ల కంటే తక్కువ ఉన్న ప్లాస్టిక్ కవర్లు,ఇతర వస్తువులను వాడకుండా వినియోగదారులకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు.120 మైక్రాన్ల కంటే తక్కువగా ఉన్న ప్లాస్టిక్ నివిక్రయిస్తున్న,నిల్వ చేస్తున్న వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను వినియోగించడం,విక్రయిం,ఏ దుకాణదారులకు జరిమానాలు విధించడంతో పాటు కేసులు నమోదు చేయాలనీ,వ్యాపారాలకు సంబంధించిన లైసెన్సులను రద్దు చేయాలనీ ఆదేశించారు.

# నూతన చట్టాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు



**ప్రజాపక్షం/వాంకిడి :** మండలంలోని జూనియర్ కళాశాల విద్యార్థులకు బుధవారం జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో నూతన చట్టాలపై, సైబర్ క్రైమ్ పైన అవాహన కల్పించారు. ఈ సందర్భంగా సంకల్ప, హబ్ ఫర్ ఎంపవర్మెంట్ అఫ్ ఉమెన్ కింద 100 రోజుల ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో భాగంగా జెండర్ స్పెషలిస్ట్ రాణి మాట్లాడుతూ తాజాగా కేంద్ర ప్రభుత్వం తీసుకచ్చిన భారతీయ న్యాయ సంహిత తోపాటు జులై 1 నుండి అమల్లోకి వచ్చిన చట్టాల గురించి, పోక్సో చట్టం, బాల్య వివాహాల నిరోధక చట్టాలపై అవగాహన కల్పించారు. ఫైనాన్సియల్ లిటరసి సాగర్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో సైబర్ క్రైమ్ చాలా పెరిగాయని, అందరు దాని పట్ల అవగాహన కలిగి ఉండాలని, ఎలాంటి లింక్స్ మన ఫోన్ కి వచ్చిన ఓపెన్ చేయవద్దని, ఎవరితో ఒటిపి చెప్పవద్దని, సమస్య వచ్చినప్పుడు వెంటనే సైబర్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కాల్ చేయాలని అన్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ సంపత్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు వారి లక్ష్యాలను చేసారుకోవాలంటే మంచి మార్గాల్లో వెళ్లాలని, ఇలాంటి అవగాహన సదస్సులు ఎంతగానో ఉపయోగపడుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జెండర్ స్పెషలిస్ట్ రాజేశ్వరి, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మొక్కల సంరక్షణ అందరి బాధ్యత



**ప్రజాపక్షం/లక్షెట్టిపేట :** మొక్కల సంరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని మండల ప్రజా ప్రతినిధులు అధికారులు అన్నారు. 75వ వన మహోత్సవ కార్యక్రమంలో బాగంగా బుధవారం మండలంలోని సూరారం రైతువేదిక వద్ద లక్షెట్టిపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మొక్కలు నాటి వన మహోత్సవం నిర్వహించారు. వాతావరణంలో జరుగుతున్న మార్పులను గమనిస్తూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించే సామాజిక బాధ్యతను చేపట్టి వాతావరణ సమతుల్యతను కాపాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి అన్నం మంగ, జడ్పిటిసి ముత్తె సత్తయ్య, తహసీల్దార్ రాఘువేంద్రరావు, ఎంపిడిఓ సరోజ, ఎంపిఓ అజ్మత్అలీ, సూపరింటెండెంట్ దేవేందర్ రావు, ఎపిఓ వెంకటరమణ, ఎంపిటిసిలు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు మొక్కలు పెంచాలి : జిఎం



**ప్రజాపక్షం/మందమర్రి :** 75వ వన మహోత్సవం కార్యక్రమం సందర్భంగా మందమర్రి ఏరియా జిఎం ఎ.మనోహర్, సింగరేణి ఎంప్లాయి వైఫ్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు సవిత మనోహర్ కార్యాలయ ఆవరణలో, ఏరియాలోని కె.కె.2 బంగ్లా ఏరియాలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జి.ఎం మాట్లాడుతూ సింగరేణి సంస్థ పర్యావరణ పరిరక్షణకు కొన్ని కోట్ల మొక్కలు నాటడం, పంచడం లాంటి కార్యక్రమంలు నిర్వహిస్తు సింగరేణి ప్రాభావిత ప్రాంత ప్రజలు పర్యావరణ రక్షణలో బాగస్వామ్యులను చేస్తోందన్నారు. ప్రతి ఒక్కరు ఒక్క మొక్కనాటి వాటి సంరక్షణ బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు.


# వట్టివాగు ప్రాజెక్టు సాగు నీరును రైతులు సద్వినియోగం చేసుకోవాలి



**ప్రజాపక్షం/ఆసిఫాబాద్ :** వట్టివాగు ప్రాజెక్టు సాగు నీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని జడ్పిటిసి అరిగెల నాగేశ్వరావు, ఎంపిపి అరిగెల మల్లికార్జున్ లు అన్నారు. బుధవారం వట్టివాగు ప్రాజెక్టు కుడి కాలువ ద్వారా ఇరిగేషన్ అధికారులతో కలసి నీటిని విడుదల చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వట్టివాగు ప్రాజెక్టు నీటిని సద్వినియోగం చేసుకోవాలని, సకాలం లో రైతులు వరి నాట్లు వేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి శంకర్, నాయకులు గాజుల సత్యనారాయణ, వెంకన్న, కాంతారావు ఇరిగేషన్ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# సమాజ సేవకు విరమణ లేదు

## ఎంపిడిఓ అబ్దుల్ సమద్



**ప్రజాపక్షం/తానూర్ :** సమాజ సేవకు విరమణ లేదని,పదవికే విరమణ అని...ప్రజల సేవకు కదాని,ఎంపిడీఓ అబ్దుల్ సమద్,అన్నారు.స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో సమావేశం హాల్లో బుధవారం ఎంపీటీసీల పదవి విరమణ ముగింపు సందర్భంగా సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.అంతకు ముందు ఎంపీటీసీలు ఐదు సంవత్సరల పదవి కాలంలో ఎదురైనా అనుభవలను సభలో పంచుకున్నారు.అనంతరం ఎంపీడీఓ అబ్దుల్ సమద్,ఎంపీవో మోహన్ సింగ్,ఏపివో గంగాధర్,సూపర్డెంట్ వేణుగోపాల్,మాజీ ఎంపీపీ రాజన్న,మాజీ సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు తాడేవార్ విట్టల్ మాజీ సర్పంచ్ జాదవ్ మాధవ్ రావ్ పటేల్,కాంగ్రెస్ నాయకులు శంకర్ చంద్ర ,గోవింద్ రావ్ పటేల్,మండలంలోని ఎంపీటీసీ సభ్యులను,కార్యలయ సిబ్బందులు,పంచాయతీ కార్యదర్శిలు,మాజీ సర్పంచ్లు,ఘనంగా సన్మానిచి వీడుకొలు పలికారు.

## అడ్మిషన్లు నిరాకరిస్తున్నట్లు చేసిన ఆరోపణలు అవాస్తవం

**ప్రజాపక్షం/చొప్పదండి :** ఎస్సీ విద్యార్థుల అడ్మిషన్లు నిరాకరిస్తున్నట్లు చేసిన ఆరోపణలు అవాస్తవం అని చొప్పదండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ తాను ఎస్సీ విద్యార్థుల అడ్మిషన్లు నిరాకరిస్తున్నారని చేసిన ఆరోపణలను ఖండించారు. ప్రవేశ పరీక్ష నిర్వాహించామని చెప్పడం అవాస్తవమన్నారు. తాను అంటే గిట్టని కొందరు వ్యక్తులు తప్పుడు సమాచారం ఇవ్వడంతో ఒకరిద్దరు మండల స్థాయి ప్రజాప్రతినిధులు సత్యదూరమైన ఆరోపణలు చేశారన్నారు. 300కు పైగా విద్యార్థులను ఈ పాఠశాలలో తగినన్ని తరగతి గదులు లేవని, అయినప్పటికీ ఈ విద్యాసంవత్సరం వందకు పైగా హాస్టల్ విద్యార్థులకు అడ్మిషన్లు ఇచ్చామని, ఇంకనూ ఇస్తున్నామని తెలిపారు. పాఠశాలలో అటెండర్, స్వీపర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, సొంత డబ్బులు వెచ్చిస్తూ పాఠశాల నిర్వహణ కొనసాగిస్తున్నామని ఆయన తెలిపారు. సమస్యలన్నీ ఎమ్మెల్యే, డీఈవోల దృష్టికి తీసుకుపోయానని, ప్రజాప్రతినిధులు పాఠశాల సమస్యలు పరిష్కారంలో శ్రద్ధ చూపాలని, తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదన్నారు.

## సమాజ అభివృద్ధిలో ప్రజాప్రతినిధులది కీలక పాత్ర



**ప్రజాపక్షం/గంగాధర :** గంగాధర మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఎంపిటిసిలకు మండల పరిషత్ సమావేశ మందిరంలో బుధవారం వీడ్కోలు పలికారు. మండలంలోని 14 మంది ఎంపిటిసిలు తమ పదవీకాలాన్ని పూర్తి చేసుకోవడంతో శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు. అనంతరం జడ్పిటిసి అనురాధ నర్సయ్య మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో ప్రజా ప్రతినిధి కీలక పాత్ర పోషిస్తారన్నారు. గ్రామాల్లో ప్రజలతో మమేకమవుతూ ప్రజాప్రతినిధులు అభివృద్ధికి పాటుపడ్డారన్నారు. గడిచిన ఐదేళ్లలో జడ్పిటిసిగా నాలుగు కోట్లతో మండలాన్ని అభివృద్ధి పథంలో నిలిపామన్నారు. మండలంలోని ప్రజాప్రతినిధులు, ప్రజల సహకారంతో ఐదేళ్ల జడ్పిటిసిగా సంతృప్తికరంగా గడిచిందన్నారు. రానున్న రోజుల్లో ప్రజాశ్రేయస్సు కోసం మరింతగా పనిచేస్తామన్నారు. మండలంలోని ఎంపిటిసిలందరూ భవిష్యత్తులో ఉన్నత పదవులు పొంది ప్రజాసేవ చేయాలని కోరుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి శ్రీరాం మధుకర్, మండలంలోని అన్ని గ్రామాల ఎంపిటిసిలు, పాల్గొన్నారు.

## గంజాయిపై అవగాహన



**ప్రజాపక్షం/వీణవంక :** వీణవంక మండల కేంద్రంలో ఎస్సై తోట తిరుపతి ఆధ్వర్యంలో గంజాయి వంటి మత్తు పదార్థాలతో జరిగే దుష్ప్రభావాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జమ్మికుంట రూరల్ సిఐ కోరె కిషోర్ హాజరై బస్టాండు కూడలిలో విద్యార్థులు, గ్రామ ప్రజలనుద్దేశించి గంజాయిపై అవగాహన కల్పించారు. వాటి వల్ల జరిగే అనర్థాలపై వివరించారు. ప్రతిగ్రామంలో ప్రత్యేక నిఘా పెట్టామని, గంజాయి వాడకం జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# పేద దళితుల భూములకు రక్షణ ఏది?



**ప్రజాపక్షం / ఎండపల్లి :** పేద దళితులు, నిరక్షరాస్యులైన వారికి తెలియకుండానే ప్రభుత్వం పంపిణీ చేసిన భూములను అప్పటి గ్రామ రెవెన్యూ అధికారి తమ పేరున పట్టా చేస్తానని చెప్పి అక్రమంగా తన బంధువులకు పట్టా చేసి, జెసిబితో చదును చేసే క్రమంలో పేద దళితులు అడ్డుకోవడంతో, ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే ఎండపల్లి గ్రామ రెవెన్యూ శివారు దస్తగిరి గుట్టను ఆనుకుని సర్వే నెంబర్ 205లో అప్పటి ప్రభుత్వం ఒక్కో కుటుంబానికి 5గుంటల చొప్పున భూమిని కేటాయించి పత్రాలను సైతం పంపిణీ చేయడంతో అనుభవదారులుగా తామే ఉన్నామని, వ్యవసాయం చేసుకుంటున్నామని వాపోయారు. అప్పటి గ్రామ రెవెన్యూ అధికారిగా పని చేసిన గౌరీ రమేష్ నిరుపేద కుటుంబాల నుండి పట్టా చేయిస్తానని డబ్బులు వసూలు చేసి వారికి తెలియకుండానే దరణి పోర్టల్‌లో తన బంధువుల పేర్లు ప్రత్యక్షం అవడంతో బాధితులు ఖంగుతిన్నారు. సుమారు రెండు ఎకరాల 20 గుంటల భూమిని నమోదు చేసుకున్నారని, ఇదంతా తెలియని బాధిత కుటుంబాలు విషయం తెలిసిన తరువాత లబోదిబోమంటున్నారు. ఈ సందర్భంగా రాజారాంపల్లి గ్రామ అంబేద్కర్ కుల సంఘం అధ్యక్షులు మంతెన స్వామి మాట్లాడుతూ 1991 లో అప్పటి ప్రభుత్వం 18 మంది దళిత కుటుంబాలకు భూమి పంపిణీ చేసిందని, గ్రామ రెవెన్యూ అధికారిగా అప్పుడు పని చేసిన రమేష్ తన బంధువుల పేరు మీద అక్రమంగా ధరణి లో నమోదు చేశాడని వాపోయారు. దీనిపై మండల రెవెన్యూ అధికారులకు, స్థానిక పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేసినట్లు తెలిపారు. తాము నిరుపేదలమని, తమకు ప్రభుత్వం అందించిన భూమిని తమ పేరున ధరణి పోర్టల్‌లో నమోదు చేసి పట్టా పాస్‌బుక్‌లు అందజేయాలని, తమకు తెలియకుండా అక్రమాలకు పాల్పడిన అప్పటి రెవెన్యూ అధికారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాజారాంపల్లి అంబేద్కర్ గ్రామ యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## కుక్కల దాడిలో వృద్ధ దంపతులకు తీవ్ర గాయాలు



**ప్రజాపక్షం/జమ్మికుంట :** జమ్మికుంట మండలంలోని నాగారం గ్రామంలో బుధవారం ఉదయం వృద్ధ దంపతులపై కుక్కలు దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన సంఘటన చోటు చేసుకుంది. కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం నాగారం గ్రామానికి చెందిన రామ్ కనకమ్మ (75)చ రామ్ బోషయ్య (80) అనే వృద్ధ దంపతులు నివసిస్తున్నారు. గత కొంతకాలంగా రామ్ కనకమ్మ అనారోగ్యం పాలై మంచానికే పరిమితమయ్యింది. బుధవారం తెల్లవారుజామున ఇంట్లో పడుకుని ఉన్న వృద్ధ దంపతులపై వీధి కుక్కలు ఒక్కసారిగా దాడి చేశాయి. ఈ దాడిలో రామ్ కనకమ్మ కాలుకు పెద్ద గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న గ్రామస్తులు జమ్మికుంట 108 అంబులెన్స్ సర్వీసుకు సమాచారం అందించడంతో ప్రథమ చికిత్స చేసిన అనంతరం వృద్ధ దంపతులను హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. హుజురాబాద్ ఆసుపత్రి వైద్యులు వైద్యం చేసిన అనంతరం మెరుగైన వైద్య చికిత్స కోసం వరంగల్ ఎంజిఎం ఆసుపత్రికి తరలించినట్లు తెలిసింది.

# సైబర్ నేరాలపై అవగాహన



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** నగరంలోని కొత్తపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గల రేకుర్తి సాన్వి జూనియర్ కళాశాలడిఫెన్స్ అకాడమీలో కళాశాల విద్యార్థులకు కొత్తపల్లి పోలీసుల ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా కొత్తపల్లి ఎస్ఐ సాంబమూర్తి మాట్లాడుతూ విద్యార్థులు, యువత సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. సైబర్ నేరస్తుల లక్ష్యం విద్యార్థులను, యువతను ఉపయోగించుకుని నేరాలకు పాల్పడడమేనని, ఫలితంగా అమాయకులైన విద్యార్థులు బలి అవుతారన్నారు. గుర్తు తెలియని వ్యక్తులు ఎరవేసే తాయిలాలపై ఆశ పడవద్దని సూచించారు. సెల్ ఫోన్లు కంప్యూటర్ల ద్వారా జరిగే నేరాలపై అవగాహన కల్పించారు. చదువుకునే వయసులో సాధ్యమైనంత వరకు మొబైల్ ఫోన్లు వాడకుండా ఉండడమే ఉత్తమమని, సైబర్ నేరాలపై విద్యార్థులు వారి తల్లిదండ్రులను చైతన్యవంతం చేయాలని తెలియజేశారు. కార్యక్రమంలో సాన్వి కళాశాల కరెస్పాండెంట్ ఎర్రంశెట్టి మునీందర్, ప్రిన్సిపాల్ సిరిపురం ప్రసాద్, కొత్తపల్లి పోలీస్ స్టేషన్ సిబ్బంది, సాన్వి కళాశాల అధ్యాపకులు, విద్యార్థులున్నారు.

# రైతు భరోసా ప్రత్యేక సర్వసభ్య సమావేశాలు



**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** రైతు భరోసా పై రైతు అభిప్రాయ సే కరణ కార్యక్రమాన్ని కనుకుల,సు ద్దాల పిఏసిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. బుధవారం సుల్తానాబాద్ మండలం కనుకుల, సుద్దాల రైతు వేదికలో చైర్మన్ కోట వీణ రా జమల్ల రెడ్డి,గడ్డం మహిపా ల్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీనియర్ ఇన్ స్పెక్టర్ సుధాకర్ రెడ్డి,ఏడిఏ శ్రీ నాథ్, మానిటరింగ్ అధికారి స్రవంతి ము ఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సం దర్భంగా పలువురి రైతుల అభి ప్రాయలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా పలువురు రైతులు మా ట్లాడుతూ కష్టపడి శ్రమించి పంట పండించే కౌలు రై తులకు రైతు భ రోసా ఇవ్వాలని కోరారు.అలాగే కౌ లు రైతును ప్రభుత్వం గుర్తించా లని, వడ్డీ లేని రుణాలు ఇచ్చేందుకు ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపాలని కోరారు.అదేవిధంగా 10,ఎకరాలకు వరకు ఉన్న రైతులకు రైతు భరోసా చెల్లించాలని పేర్కొన్నారు. అలాగే పరిశ్రమలు స్థాపించిన సేద్యం చేయనిభూములకు,ఉద్యోగులకు,గుట్టలు,బీడు భూములకు రైతు బంధు ఇ వ్వకూడదని కోరారు.కౌలు దారులకు,10 ఎకరాల వరకు భూమి క లిగిన రైతులకు ఇరువురికి రైతు భరోసా చెల్లించాలని పేర్కొన్నా రు.అనంతరం జిల్లా అధికారులు రైతుల మాట్లాడిన ప్రతి సలహా, సూచనలు క్షుణ్ణంగా పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తా మని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో కనుకుల,సుద్దాల సీఈవోలు బొంగోని శంకర్ గౌడ్, సతీష్ తో పాటు పాలకమండలి సభ్యులు మాచర్ల అశోక్, గాంధ్ర శంక ర య్య,గూడ రమేష్,మైలారం నారాయణ, వెంగళరావు, పూరెల్ల లలిత, కోల జగన్, కనకమ్మ, చంద్రశేఖర్‌రెడ్డి సిబ్బంది,రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కిటిఎ డిఎ ఇచ్చేందుకు సర్క్యూలర్ జారీ

### ఎఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం

**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** గత సంవత్సరం నవంబర్ 30న జరిగిన అసెంబ్లీ మరియు 2024 మే 13 న పార్లమెంటు ఎన్నికల విధులలో పాల్గొన్న సింగరేణి క్లరికల్ మరియు సెక్యూరిటీ సిబ్బందికి ఇచ్చిన స్పెషల్ లీవుల స్థానంలో ఓడి మస్టర్లు ఇవ్వాలని గడిచిన ఆరు నెలలుగా గుర్తింపు పత్రం రాకపోయినా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజకుమార్ ల తీవ్ర కృషి తో యాజమాన్యంతో, ప్రభుత్వంతో ,ఎలక్షన్ అధికారులతో పలు దఫాలుగా చర్చించి ఓ.డి ఇవ్వాలని అడిగినప్పటికిని అది కాకుండా టిఏ. డిఏ ఇచ్చేందుకు యాజమాన్యం అంగీకరిస్తూ యాజమాన్యం సర్క్యులర్ జారీ చేసిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఓ.డి మస్టర్ల విషయంలో ఎంతో ఆవేదన చెందిన సింగరేణి సిబ్బందికి కనీసం గతంలో లేని విధంగా టిఏ డిఏ ఇవ్వడం ఇది ఒక గొప్ప విజయంగా భావిస్తూ, ముందునుంచి కార్మికుల పక్షాన నిలబడి ఘన విజయం సాధించిన ఏఐటియుసి కృషి ని గమనించగలరని ఆయన తెలిపారు.

## సింగరేణి బొగ్గు బ్లాకులో వేలంపై కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి ఏమిటి?

**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** సింగరేణి బొగ్గు బ్లాకుల ప్రైవేటైజేషన్ వేలం పాటలు వెంటనే ఆపాలని రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే యుద్ధ ప్రాతిపాదికన ఆపడానికి ప్రత్యక్ష పోరాటాలకు రావాలని ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న బొగ్గు బ్లాక్ ల వేలంకు వ్యతిరేకంగా జరుగుతున్న ఉద్యమాలకు పెద్దన్న పాత్ర పోషించాలని ఏఐటీయూసీ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కదారి సునీల్ డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రానికి గుండెకాయ లాగా దేశానికి అన్నం పెట్టే నల్లని బంగారం సింగరేణి బొగ్గు గనులు ఇప్పటికే సింగరేణినీ పూర్తిగా కాంట్రాక్టీకరణ చేసి కొత్తగా భూగర్భ గనులు ప్రారంభించక ఓపెన్ కాస్ట్ పేరుతో సింగరేణి గోదావరి పరివాహక ప్రాంతాన్ని కోల్బెల్టును మొత్తం బొందల గడ్డగా మార్చిన స్థితి నుండి బయటపడక ముందే మళ్లీ బొగ్గు బ్లాక్ లవేలం పాటలు వేయడం ప్రభుత్వ రంగ సంస్థను బొంద పెట్టడమే అని కదారి సునీల్ ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్రంలో అధికారంలో కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణి సిరుల తల్లిని కాపాడుకోవడానికి ప్రత్యక్ష పాత్ర ముఖ్యమంత్రి తీసుకొని కేంద్ర ప్రభుత్వ పెద్దల దగ్గరికి తీసుకెళ్లి చర్చించి వెంటనే ఆపాలని కోరారు. లేనిపక్షంలో తెలంగాణ రాష్ట్ర మొత్తం పెద్ద ఎత్తున పోరాటాలు కార్యక్రమాలు ఉధృతం చేయవలసి వస్తుందని హెచ్చరించారు.

## ఎంపిపి, పాలకవర్గానికి సన్మానం

**ప్రజాపక్షం/నిజాంసాగర్:** నిజాంసాగర్ మండల పరిషత్ పాలక వర్గం సభ్యుల పదవీకాలం బుధవారం ముగియడంతో నిజాంసాగర్ మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఎంపీపీ అధ్యక్షురాలు పట్లోళ్ళ జ్యోతి దుర్గారెడ్డి, వైస్ ఎంపీపీ మనోహర్‌తో ఎంపీటీసీ సభ్యులను ఉమ్మడి జిల్లాల మాజీ జడ్పీ చైర్మెన్ దఫేదర్ రాజు, మండల పరిషత్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, నాయకులు శాలువా, పుష్పగుచ్ఛంతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 5 సంవత్సరాల పాటు ఎంతో కష్టపడి మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధిలో ముందుకు నడిపించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ గంగాధర్, ఎంపీఓ యాదగిరి, అచ్చంపేట సొసైటీ చైర్మెన్ నర్సింహారెడ్డి, గున్కుల్ వాజిద్‌అలీ, మల్లూరు సొసైటీ చైర్మెన్ కళ్యాణి విఠల్‌రెడ్డి, నాయకులు గంగారెడ్డి, సత్యనారాయణ, రమేష్‌గౌడ్, ఆనంద్‌కుమార్, అంజయ్య, రాజు, విజయ్, లింగాగౌడ్ పాల్గొన్నారు.

## చెక్కుల పంపిణీ



**ప్రజాపక్షం/మెట్ పల్లి :** పట్టణానికి చెందిన 58 మంది కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ రూ, 5,806,728, చెక్కులను లబ్ధిదారులకు మండల పరిషత్ కార్యాలయంలో గురువారం కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రాణవేని సుజాత సత్యనారాయణ, వైస్ చైర్మన్ బోయినపెల్లి చంద్రశేఖర్ రావు, మెట్ పల్లి తహసిల్దార్, కౌన్సిలర్ కిషోర్, పురుషోత్తం, మొరపు తేజ, రమేష్, జియాఉల్‌హక్, మైనార్టీ పట్టణ అధ్యక్షుడు జావిద్, శ్రీను, శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్‌ను కలిసిన ఎంపిపి, జెడ్‌పిటిసిలు



ప్రజాపక్షం/ధర్మపురి : మరికొద్ది రోజుల్లో ఎంపిపి, జెడ్పిటిసి పదవీ కాలం ముగుస్తున్న సందర్భంగా బుగ్గారం జెడ్పిటిసి, ఎంపిపిలు బాదినేని రాజేందర్, రాజమణిలు బుధవారం ధర్మపురిలోని ఎమ్మెల్యే అధికారిక నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి జ్ఞాపికను అందజేసి, శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్, కాంగ్రెస్ నాయకులు ముస్కు నిశాంత్ రెడ్డి, నాయకులు కొండపల్కల వెంకటేశ్వర్ రావు ఉన్నారు.

## కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్యే



ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం : జగిత్యాల జిల్లా రైతు ఐక్యవేదిక ఆధ్వర్యంలో నూతనంగా జిల్లాకు వచ్చిన కలెక్టర్ సత్యప్రసాద్‌ను జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్‌తో కలిసి రైతులు పలు సమస్యలు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు ఐక్యవేదిక అధ్యక్షులు నల్ల రమేష్ రెడ్డి, ఎంపిపి మారు సాయిరెడ్డి, ఇబ్రహీంపట్నం మండల కో ఆప్షన్ ఏలేటి చిన్నారెడ్డి, మాజీ సర్పంచ్ దారిశెట్టి రాజేష్, రైతు నాయకులు నేమూరి సత్యనారాయణ, రెబ్బటి రాజేందర్, తీగల విక్రం రెడ్డి, పిట్టల వంశీ, తీగల శ్రీనివాస్ రెడ్డి, ఎలిసే చిన్న రాజు, కాసిరెడ్డి శేఖర్, నల్ల సత్యనారాయణ పాల్గొన్నారు.

## డిజిటల్ గదులు ప్రారంభం

ప్రజాపక్షం/చందుర్తి : మండలంలోని ఎనగల్ గ్రామప్రభుత్వ పాఠశాలలో చందుర్తి జడ్పీటీసీ నాగంకుమార్ భుధవారం డిజిటల్ తరగతి గదులను ప్రారంభించారు.గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత ప్రాథమిక పాఠశాల విద్యార్థులతో కలిసి సమయానికి చేరుకుని ప్రతిజ్ఞలో పాల్గొన్నారు.అనంతరం తరగతి గదులలోకి వెళ్ళి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఉపాధ్యాయులు విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలన్నారు.జడ్పీటీసీ వెంట మాజి సర్పంచులు లింగంపల్లి సత్తయ్య,ఎన్గంటి శంకర్ ఉన్నారు.

# సమష్టి కృషితోనే జిల్లా అభివృద్ధి

ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి : సమిష్టి కృషితోనే జిల్లాను అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపామని జెడ్పి చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఐదు సంవత్సరాల కాలంలో ప్రజా సంక్షేమమే లక్ష్యంగా విశేష కృషిచేసిన సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు. బుదవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో చైర్ పర్సన్ అధ్యక్షతన సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. అనంతరం జడ్పీటిసిల పదవి కాలం ముగుస్తునందున ఆత్మీయ సన్మానం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ అరుణ మాట్లాడుతూ మాజీ, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ మార్గదర్శనం మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్ సూచనలతో జిల్లా స్వర్ణతోముకాభివృద్ధి జరిగిందని, దానికి అధికారులు, సభ్యులు చేసిన కృషి మరువలేనిదని కొనియాడారు. సమిష్టి కృషితోనే రాష్ట్రం, దేశంలోనే జిల్లాను అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపామనీ, దానికి ఉత్తమ జిల్లా పరిషత్ అవార్డు కూడా సాధించామని గుర్తు చేశారు. నూతనంగా ఏర్పడిన జిల్లాకు తొలి చైర్ పర్సన్ గా ఉండటం నా అదృష్టంగా భావిస్తున్నాను. నన్ను నమ్మి ఇంత పెద్ద భాధ్యత ఇచ్చిన మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే కేటీఆర్, ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ, నాకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించానని అనుకుంటున్నాను. నాకు జెడ్పీటీసీ గా అవకాశం



ఇచ్చిన కోనరావుపేట మండల ప్రజలకు ధన్యవాదాలు.అనంతరం చైర్ పర్సన్ జడ్పీటిసి లకు, ఎంపీపీ లకు సన్మానం చేశారు. చైర్ పర్సన్ బిఆర్ఎస్ వేములవాడ నియోజక వర్గ ఇంచార్జి చల్మెడ లక్ష్మి నరసింహా రావు, బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు తోట ఆగయ్య, మున్సిపల్ చైర్ పర్సన్లు జిందం కల చక్రపాణి, రామతీర్థపు మాధవి రాజు, నాయకులు, ప్రజా ప్రతినిదులు, అధికారులు సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, జడ్పీటిసి లు కత్తెరపాక ఉమ కొండయ్య, నాగం కుమార్, గట్ల మీణయ్య, మ్యాకల రవి, ఏష వాణి తిరుపతి, గుండం నర్సయ్య, చీటి లక్ష్మణ్ రావు, గూగులోత్ కళావతి సురేష్ నాయక్, కొమిరి శెట్టి విజయ లక్ష్మణ్, కో ఆప్షన్ సభ్యులు చాంద్ పాషా, ఎంపీపీలు చంద్రయ్య గౌడ్, కరుణ సురేందర్ రెడ్డి, గంగం స్వరూప మహేష్ రెడ్డి, భూల, పిల్లి రేణుకా కిషన్, జడ్పీ సీఈవో ఉమారాణి, డిప్యూటీ సీఈఓ గీత, జిల్లా అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## దేశంలో ప్రముఖపాత్ర పోషించేది పాత్రికేయ వృత్తి

### ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

ప్రజాపక్షం/తంగళ్ళపల్లి : తంగళ్ళపల్లి మండలం నూతన ప్రెస్‌క్లబ్ భవనాన్ని ప్రభుత్వవిప్ ఎంఎల్ఏ ఆది శ్రీనివాస్,ఎంపిపి మానసరాజు జడ్పీటీసీ లింగారెడ్డి తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజాన్ని చైతన్యపరచడంలో,సాంఘీక దురాచారాలు ఏలెత్తి చూపడంలో ప్రముఖపాత్ర వహిస్తున్నది జర్నలిస్టులేనని అన్నారు.నిజాన్ని నిర్భయంగా ప్రజల పక్షాన ఉంటూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటారని కొనియాడారు.ప్రభుత్వపథకాలు,ప్రజాసంక్షేమ పథకాలు ముందుకు చేరవేయడంలో ప్రముఖపాత్ర ఉంటుందన్నారు.జర్నలిజం మంచిమార్గంలో నడిపిస్తుందని ఒక్కో పాత్రికేయుడు వందమందితో సమానం అన్నారు.ప్రజాపాలన వచ్చిందని ఆరుగ్యారంటీలలో ఐదు గ్యారంటీలను ప్రజాప్రభుత్వం అమలు చేసిందన్నారు.ఋణమాఫి కూడా ఆగస్టులో చేసితీరుతామని చెప్పారు.గుట్టలకు,రాళ్ళకు రైతుబంధు ఉండదని అర్హులైన వ్యక్తులకు ఋణమాఫి జరుగుతుందన్నారు.అభివృద్ధి ఎక్కడ ఆగదని అసత్యాలు చెప్పేవారిని నమ్మవద్దని ప్రభుత్వవిప్ ఆదిశ్రీనివాస్ తెలిపారు.నేతన్న,రైతన్న సమస్యలు పరిష్కరించి వారికి అండగా ఉంటామని అన్నారు.కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ సభ్యులతో పాటు వివిధ పార్టీల ప్రజాప్రతినిధులు,నాయకులు,అధికారులు పాల్గొన్నారు.

## అంకితభావంతో పనిచేశాం

ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట : నేటితో పదవీకాలం ముగియడంతో స్థానిక ప్రజాప్రతినిధులకు ఘనంగా ఎల్లారెడ్డిపేట మండలంలో వీడ్కోలు సమావేశం మందిరంలో నిర్వహించారు.మండల ప్రజలకు అంకితభావంతో పనిచేశామని జడ్పీటీసీ చీటిలక్ష్మణ్ రావ్,ఎంపీపీ పిల్లిరేణుక తెలిపారు.భుధవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయం వద్ద ప్రజాప్రతినిధులకు,ఎంపీటీసీలకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు.ఐదు సంవత్సరాలు తాను చేసిన సేవలు గుర్తుకు ఉంటాయని మండల ప్రజలకు కృతజ్ఞులమని అన్నారు.ప్రజలకు సేవచేసే భాగ్యం మాకు దక్కిందని మళ్ళీ అవకాశం వస్తే మీరు ఆశీర్వదించాలని



ప్రజలను కోరారు.ప్రజల ఆశీస్సులతో పనిచేశామని భావోద్వేగంతో చెప్పారు.కార్యక్రమానికి జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు తోట ఆగయ్య హాజరయ్యారు.వారిని అభినందించి శాలువాలతో సత్కరించారు.కార్యక్రమంలో ఎంపీటీసీలు ప్రజాప్రతినిధులు మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పంచాయితి అధికారి వజీర్ అహ్మద్,ఎంపీడీవో సత్యం,పశువైద్యాధికారిణి రేణుక,ఉపాధికల్పన అధికారి,మల్లేషం,ఏపీవో,మండల అధికారులు,రెవిన్యూ సిబ్బంది తదితరులు వీడ్కోలు పలికారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత



ప్రజాపక్షం/జమ్మికుంట : అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను పట్టుకున్నట్లు జమ్మికుంట సిఐ వరగంటి రవి తెలిపారు. బుధవారం ఏఎస్ఐ వెంకటేశ్వర్లు బ్లూకోట్ సిబ్బందితో జమ్మికుంట పట్టణంలో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా సాయి అంజన్న ఫంక్షన్ హాలు వద్ద ఒక ఇసుక ట్రాక్టర్ ఎలాంటి అనుమతి పత్రం లేకుండా ఇసుకను తరలిస్తుండగా పట్టుకోవడం జరిగిందన్నారు. విలాసాగర్ గ్రామానికి చెందినదిగా, డ్రైవర్ సిరిసేటి అరవింద్, ఓనర్ అద్దూరి సమ్మయ్యది గుర్తించి కేసు నమోదు చేసినట్లుగా సిఐ తెలిపారు.

## విద్యాసంస్థల బంద్‌కు గిరిజన సంఘం సంపూర్ణ మద్దతు

ప్రజాపక్షం/కరీంనగర్ : నీట్ పరీక్షను రద్దు చేసి తిరిగి పరీక్షను నిర్వహించాలని, లీకేజీపై సుప్రీం కోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని, రాష్ట్రాలకే పరీక్షల నిర్వహించే అధికారం కల్పించాలనే పలు డిమాండ్ల విద్యార్థి, యువజన సంఘాల ఐక్య కార్యచరణ కమిటీ ఇచ్చిన దేశవ్యాప్తంగా విద్యాసంస్థల బంద్‌కు తెలంగాణ గిరిజన సంఘం సంపూర్ణ మద్దతు ప్రకటించినట్లు ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బీమా సాహెబ్ తెలిపారు. నీట్ ప్రవేశ పరీక్షల్లో జరిగిన అవకతవకల వల్ల 24 లక్షల మంది విద్యార్థులు నష్టపోయి తీవ్ర ఆందోళనలో ఉన్నారని ఆయన తెలిపారు. ఉన్నత చదువుల కోసం నిర్వహిస్తున్న ప్రవేశ పరీక్షలు నిర్వహించడంలో ఎన్డీఏ కేంద్ర ప్రభుత్వం గతం నుంచి తీవ్రంగా విఫలమయ్యిందని ఆయన విమర్శించారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీని రద్దు చేసి గతంలో మాదిరిగానే మెడికల్ అడ్మిషన్లు రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు అనుమతి ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## ఐఐఐటి బాసర కౌన్సిలింగ్‌కు ఎంపికైన విద్యార్థినిలు

ప్రజాపక్షం/చొప్పదండి : చొప్పదండి మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో



చదివి పదవ తరగతి ఉత్తీర్ణులైన ఎ.సావిత, జి.అక్షిత, ఏ.నవీన, ఐఐఐటి బాసరలో ఆరు సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ బిటెక్ కోర్సులో ప్రవేశానికి మొదట విడత ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థినులను మండల విద్యాధికారి అంబాటి వేణు కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జంగం శ్రీనివాస్, పాఠశాల ఉపాధ్యాయులు మహేష్, శ్రీనివాస్, ముకుంద్, అంజనీదేవి, తిరుపతి, శ్రీధర్, పల్లవి, శ్రీవాణి, స్నేహలత, గోపాల్, రేణుకలను ప్రత్యేకంగా అభినందించి పై చదువులు చదివి మంచి ఉద్యోగాలు పొంది దేశానికి సేవ చేయాలని కోరారు.

## ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు

ప్రజాపక్షం/వర్ధన్నపేట : ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఐనవోలు మండల తహసీల్దార్ విక్రమ్ కుమార్ అన్నారు. గురువారం హన్మకొండ జిల్లా ఐనవోలు మండలం లోని రెవెన్యూ శివారులోని సర్వే నెంబర్ 1150 విస్తర్ణం ఏ 1.07గుంటలు, సర్వే నెంబర్ 1163 విస్తర్ణం ఏ 0.34 గుంటలు మొత్తం విస్తర్ణం ఏ 2.01గుంటలు రాష్ట్ర ప్రభుత్వం గతములో సోషల్ వెల్ఫేర్ డిపా ర్ట్మెంట్ ద్వారా నివాస గృహముల కొరకు కొనుగోలు చేసినటువంటి ప్రభుత్వ భూమిలో కొందరు వ్యక్తులు ఆక్రమించుకొన్నట్లు తెలిసివెంటనే అట్టి భూమికి హద్దులు నిర్ణయించి, కానీలు పాతి ఫెన్సింగ్ వేయించాన్నారు. ఈ భూమి ప్రభుత్వభూమి గా బోర్డు ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రభుత్వ భూమిలో ఎవరైనా ఆక్రమించిన హద్దులు తొలగించిన వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుంటామని హెచ్చరించారు.



## వెన్నెల గ్రామ సంఘానికి స్థలం కేటాయించాలని వినతి

ప్రజాపక్షం/ జైపూర్ : మహిళ స్వయం సంఘాలకు కార్యాలయ భవనం కేటాయించాలని మహిళ సంఘాల సభ్యులు తహసీల్దార్‌రకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జైపూర్ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని జైపూర్ గ్రామంలో సుమారు



30 నుండి 40 స్వయం సహాయక సంఘాలు ఉన్నాయని, ఈ సంఘాలలో సుమారుగా 500 నుండి 600 మంది సభ్యులు ఉన్నారని, ఈ చిన్న సంఘాలతో పాటు గ్రామ సంఘం ప్రతినెల సమావేశాలు సభలు నిర్వహించుకోవడానికి భవనం లేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. గతంలో ఉన్న తహసిల్దార్ కి వెన్నెల గ్రామ సంఘం ఆధ్వర్యంలో స్వయం సహాయ సంఘాలకు స్థలం కేటాయించి భవన నిర్మాణానికి సహకరించాలని కోరడం జరిగిందన్నారు. మండలంలోని ఐకెపి కార్యాలయం కి దగ్గరలో ఉన్న 152 సర్వేనెంబర్ పెగడపల్లి శివారులో ప్రభుత్వ భూమి ఉందని, దాన్ని స్వయం సంఘాలకు కేటాయించాలని విన్నవించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వెన్నెల గ్రామ సంఘం అధ్యక్షురాలు పద్మ, కోశాధికారి మంజుల, గ్రామ సంఘం సభ్యులు సునీత అంజలి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ రైతు ప్రభుత్వం

ప్రజాపక్షం/వర్ధన్నపేట : రైతు ప్రభుత్వం గా కాంగ్రెస్ ప్రభుత్వం మని తెలంగాణ రాష్ట్ర టెస్కాబ్ చెర్మన్ మార్నినేని రవీందర్ రావు అన్నారు.



బుధవారం వర్ధన్నపేట మండల కేంద్రంలో రైతు కేంద్ర సహకార బ్యాంకు నిర్వాహకులతో సహకార బ్యాంక్ హాలో పిఎసిసిఎస్ చెర్మన్ రాజేష్ ఖన్నా ఆధ్వర్యంలో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర టెస్కాబ్ చెర్మన్ రవీందర్ రావు హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల రుణమాఫీ ఏక కాలంలో చేశారని తెలిపారు. దేశ చరిత్రలోనే ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ అనేది కాంగ్రెస్ పార్టీ వల్లే సాధ్యమైందని స్పష్టం చేశారు. తన రాజకీయ్య ప్రస్థానం వర్ధన్నపేట నుండే ప్రారంభంమైదా న్నారు. తానకు ఐనవోలు మండలం జన్మనిస్తే వర్ధన్నపేట రాజకీయ్య జన్మనిచ్చిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ చెర్మన్ అంగోతు అరుణ, కాగ్రెస్ పార్టీ నాయకులు బ్యాంక్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.